# మా సింహం పిల్ల

శ్రీమతి ప్రాతూరి లక్ష్మమ్మ గారు

నేను మావాళ్ల యింటికి వెళ్లేను. నేను యింటికి వెడితే సరి పిల్లలంతా నన్ను వదలిపెట్టరు. అందులో సింహాపిల్లంటే నాకు చాలా ముద్దు. అందరిలోకి సింహమే అల్లరి తక్కువ చేస్తాడు. ఏమాట మాట్లాడినా బహు ముద్దుగాను అందముగాను మాట్లాడుతాడు. మా సింహము అసలు పేరు నరసింహమూర్తిగాని అందరు ముద్దుకు సింహము అంటాము. అవాళ మాయింటికి చిలకడదుంపలు తెచ్చేరు. మా పిల్లలకు దుంపలంటే చాలా యిష్టం. అందువల్ల దుంపలు మాస్తె బలతకనివ్వరు. సాధ్యమైనంతవరకు వాళ్ల అమ్మ పిల్లలు చూడకుండా దాస్తుంది. ఎన్ని అంతఃపురాల్లో దాచినా వాళ్లకు తెచ్చుకునే నేర్పు వుంది. అటువంటివాటిలో మా సింహం చాల ప్రవీణుడు. నేతువు దుంపలు రావడం చూచేడు. నిమ్మళంగా తమ్ముడు గోపాలంతో అంటకాల్చేడు 'ఓరేయి, గోపాలం! బుట్టెడు దుంపలొచ్చాయిరో' అంటూను. గోపాలం గబగబ పరిగెత్తుకువచ్చేడు. ఇల్లంతా గాలించి వెతికేడు. ఎక్కడా కనపడలేదు దుంపలు. తల్లిదగ్గర కొచ్చేడు. అమ్మా! నాకో దుంపయియ్యవే అంటూను వేపించుకుతినడం మొదలుపెట్టేడు. 'దుంపల్లేవు గింపల్లేవు. వెధవా! బళ్లోకి వెళ్లకుండా యింకా యింట్లో యేం చేస్తున్నావు?' అని చల్లచేసుకుంటూ వాళ్లమ్మ కేకలేసింది. ఇక వాడి మంత్రం పారదనుకొని పిల్లలంతా సీతక్కయ్య దగ్గరకొచ్చేరు. దాని పేరు అసలు సీతగాని అంతా సీతక్కయ్య అంటారు. పెద్దవాళ్లు కూడాను. ఆఖరికి యింట్లో జీతగాళ్లు కూడా సీతక్కయ్యగారు అంటారు.

మా సీత చాలా చెడ్డది. ప్రసూనకి నాలుగు బుర్లు చెప్పి ఒప్పించవచ్చునుగాని సీతచేత ఒప్పించలేము. సీత తను పట్టిన పట్టు విడువదు. ఎంతటివాళ్లైనా అది చెప్పినట్టు వినవలసినదే. వాళ్ల నాన్న సీత అల్లరి చేస్తూంటే భయపెట్టబోతాడు. కొట్టడానికి వచ్చే వాళ్ల నాన్నని చూడ్డంతోటే సీత గబగబ బొజ్జాడించుకుంటూ దొర్లుకుంటూ పరిగెత్తుకు వెళ్లి రెండుచేతులు తండ్రికాళ్లకు మెలేసి 'నాన్నోయి. ప్రసన్నక్కయ్య మాకు అల్లరిచేస్తూంది చూడవే కొట్టు' అంటుంది. వాళ్ల నాన్నకు యేమి చేయుటకు తోచక దెబ్బకొట్టబోయే సీత బుగ్గలమీద ముద్దుల వర్షం కురిపించి అల్లరిచేయకు ప్రసన్న అని తన్ని నిజంగా కొడతాడేమోనని బిక్కమొగం వేసుకు చూస్తున్న ప్రసన్నమీద నాలుగు కేకలు పెట్టి వెడతాడు. దెబ్బలు తప్పించుకోడంలో అంత నేర్పరి సీత.

మా సింహం అసాధ్యుడు. దుంపలొచ్చింది వాళ్లమ్మ యెక్కడ పెట్టింది మాట్లాడకుండా చూస్తున్నాడు. చెల్లెలు శకుంతల సింహానికి స్నేహం. వాళ్లది ఒకయీడు కూడాను. 'శకుంతలా! మనం దుంపలు తీసుకు కాల్చుకుందాం, దా' అని దాన్ని లాక్కొచ్చేడు. చిన్న కుర్చీపీట తెచ్చేడు. తనెక్కేడు. అందలేదు. చిన్న కర్రపుచ్చుకు ఉ ఉ ఉ అని పైన అలమరమీద విస్తళ్లకట్టకింద వాళ్లు పెట్టిన తాటాకుబుట్టని తోస్తున్నాడు. కాని అది పడలేదు. అలసిపోయేడు. సింహాన్ని రాశతో కిందకు చూస్తున్నాడు. సీతక్కయ్య తలుపుసందులోంచి తొంగిచూస్తూంది.

సింహానికి ప్రాణంలేచొచ్చింది. 'చీతక్కయ్యా! వచ్చావా దాదా దబ్బున దా దుంపలబుట్ట దిగో' అన్నాడు. చీతక్కయ్య కుర్చీపీటమీదయెక్కి కర్రపెట్టిబుట్టనుపడెయ్యాలని తంటాలు పడింది. అందలేదు. సీతక్కయ్యకు దిగులుపుట్టింది. నాల్గువైపులాచూసింది. 'ఇంతలోకె ఒకవుపాయంతోచింది. 'సింహాం! సింహాం! నీచిన్నకుర్చీ పట్టుకురారా' అంది.

సింహాంచిన్నకుర్చీసంగతి కొంచెంచెప్పాలి. ఆకుర్చీచాలచిన్నది. అదియెవర్నిముట్టుకో నియ్యడు. సింహానికి ఒకరోజుకోపంవచ్చింది. ఎక్కడాకనపడడు. ఇల్లంతావెతకేరు. చుట్టు పక్కలయిళ్లన్నిచూచేరు. కనపడలేదు. వాళ్లమ్మ పిల్లలందర్ని కోప్పడింది. సింహాని వెతు క్కొనిరమ్మనింది. వాళ్లనాన్నవచ్చికోప్పడుతారు. ఇంకాస్సేపటికి సీతక్కయ్యవచ్చి సింహాం గదిలో మూలకుర్చీలో నిద్దరపోతున్నాడు అనిచెప్పింది. అది సింహాంకోపగృహమన్న మాట. అప్పటినుంచి ఆకోపం ధర్మమాఅంటూ ఆకుర్చీ సింహాం ఆస్తిఅయింది.

చిన్నకుర్చీపట్టుకు సింహాంవచ్చేడు. సీతపీటమీదకుర్చీవేసుకు కర్రతోబుట్టపడకొట్టింది. బుట్టకిందపడడంలో సీతమీదకూడా రెండుమూడుదుంపలుపడ్డాయి. దుంపలుచూచిన ఆనం దంలో దెబ్బతగిలినట్టులేదు. బుట్టపడేశనచప్పుడుకే పిల్లలంతాపోగయ్యారు. తలోదుంపయెత్తు కెళ్లి నీళ్లపోయిలోవేసుకు కాల్చుకున్నారు. అంతాకలసితిన్నవితినగా మిగిలినవి పెట్టుకు బువ్వాలాటఆడుతున్నారు. వాళ్లమ్మవంటయింట్లో చల్లచేసుకుంటూంది. ఈయుడావిడంతా ఆమెకు తెలియదు. ఆవెడమడికట్టుకువంటచేస్తూ పులుసుపెడతామని బుట్టకేసిఅలమరుపైకి చూసింది. బుట్టపైనకనపడలేదు. కిందవట్టిబుట్టకనబడింది. ఆమెకు చాలాకోపంవచ్చింది. ఇదంతా పెద్దవాడు సేతువుడుచేసాడనే ఆమెఅభిప్రాయం. కనక 'చూడు, సేతు! బుట్టెడు దుంపలుపట్టుకెళ్లి బళ్లోపిల్లలందరికి పంచిపెట్టావు' అనికేకలుపెడుతూంది. ఆకేకలకే గోపాలం పరుగెత్తుకొచ్చేడు. సావిట్లోరాసుకుంటూకూర్చున్న వాళ్లనాన్నకూడావచ్చేడు. వట్టితాటా కులబుట్ట ఒకచేతులోపట్టుకొని రెండవచేతిలో సేతువుడ్ని బుగ్గలుపట్టుకు కోపపడుతూవున్న వాళ్లమ్మనిచూచి 'ఏమిటది? యెందుకు?' అన్నాడు వాళ్లనాన్న అమ్మకేసిచూచి. 'చూడండి బుట్టెడుదుంపలు పట్టుకొనివెళ్లి బళ్లో పిల్లలందరికిపంచివచ్చేడు పులుసులోకి ఒకదుంపన్నా లేదు' అని వట్టిబుట్టకిందపారవేసింది. 'తేగానే అందరికీ తలోదుంపాయిస్తే నీబుట్టెడుసీకేవుండేవిగా' అంటూవాళ్లనాన్న సేతువుడ్ని విడిపించుకు చెయ్యిపట్టుకొనిసావిట్లోకి తీసుకువెళ్లేడు. సీత క్కయ్య సింహాంయింకా ఆడుతూనేయున్నారు. సేతువుడ్ని వాళ్లనాన్న అడిగేడు. 'నేనెరుగను నాన్నా' అని అన్నాడు. పిల్లలందర్నిపిలిచేడు. సింహ్వాం, సీతక్కయ్యా దొంగలని తేలింది. 'ఏమేవు! దొంగలను పట్టుకున్నాను. నావంతుఅయింది. శిక్షవిధించుటనీవంతు' అని సీతక్క య్యని, సింహాన్ని అప్పచెప్పేడు వాళ్లఅమ్మకు. అప్పుడు ఆదొంగలను కొట్టవలెనో తిట్ట వలెనో తెలియలేదు. వాళ్లనాన్న సింహ్వాంమీదను వాళ్లమ్మ సీతక్కయ్యమీదను ముద్దుల వర్షం కురిపించేసేరు.